## అలంకారప్రాయంగా నిలిచిన కల్హేర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనం






# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

సోమవారం 3 ఆగస్టు 2026 పేజీలు : 8


# మల్కాపూర్‌లో డ్రైనేజీ సమస్యలు




- గ్రామస్తులపై,విద్యార్థుల ఆరోగ్యంపై ముప్పు..
- విద్యాసంస్థల చుట్టూ మురుగు నీరు..
- దోమల విజృంభణతో వ్యాధుల భయం..
- చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, తల్లిదండ్రుల విజ్ఞప్తి...

**గ్రామస్తుల సమస్యలు**

- డ్రైనేజీ బ్లాక్
- దుర్వాసన
- దోమల బెడద
- వైవ్యాల ప్రమాదం
- పిల్లలు, వృద్ధుల ఇబ్బంది

కొండాపూర్

ప్రజా జ్యోతి

కొండాపూర్ మండలంలోని మల్కాపూర్ గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా గ్రామంలోని విద్యాసంస్థల పరిసరాల్లో డ్రైనేజీలు పొంగిపొర్లి మురుగు నీరు నిల్వ ఉండడంతో విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. మురుగు నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు విపరీతంగా పెరిగి విద్యార్థులు, గ్రామ ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపే పరిస్థితి నెలకొంది. ఇలాంటి అపరిశుభ్ర వాతావరణం కారణంగా డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దుర్వాసన, మురుగు నీటి మధ్య విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలకు వెళ్లాల్సి రావడం తల్లిదండ్రులను కలవరపెడుతోంది. డ్రైనేజీలను సకాలంలో శుభ్రం చేయకపోవడం, మురుగు నీటి పారుదల సక్రమంగా లేకపోవడం వల్ల సమస్య మరింత తీవ్రమవుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటి వరకు శాశ్వత పరిష్కారం చూపలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల ఆరోగ్యం, గ్రామ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని - మిగతా3లో

## కల్హేర్ మండల పరధిలో జోరుగా వరి నాట్లు

భారీ వర్షాలతో ఊపందుకున్న సాగు..

పెరిగిన కూలీ రేట్లతో రైతుల ఆందోళన



# ఘనంగా జహీరాబాద్‌లో ఊరడమ్మ దేవతకు బోనాలు





బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాసిద్దం.ఉజ్వల్ రెడ్డి

మాజీ టిజిఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్

**జహీరాబాద్, ఆగస్టు 02 (ప్రజా జ్యోతి న్యూస్)** జహీరాబాద్ పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించిన ఊరడమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా జరిగాయి. పట్టణంలోని గడి విధి, మాణిక్ ప్రభు వీధి, గాంధీనగర్, హమాలీ కాలనీలలో నిర్వహించిన ఉత్సవాల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. సిద్దం ఉజ్వల్‌రెడ్డి, మాజీ టీజీఐడీసీ చైర్మన్ మహ్మద్ తన్వీర్ పాల్గొని ఊరడమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజక వర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, మంచి వర్షాలు కురిసి రైతులకు సమృద్ధిగా పంటలు పండాలని అమ్మ వారిని ప్రార్థించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు డా. సిద్దం ఉజ్వల్‌రెడ్డి, మహ్మద్ తన్వీర్ ని శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. బోనాల ఉత్సవాల సందర్భంగా భక్తుల సందడి, సాంప్రదాయ కళారూపాలు, మహిళల బోనాల సమర్పణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ యునూస్, సీడీసీ చైర్మన్ ముబీన్, ఆత్మకమిటి చైర్మన్ రాంలింగా రెడ్డి, జహీరాబాద్‌డ న్యాల్కల్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, భాస్కర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మంకాల్ సుభాష్, మున్సిపల్ వైస్ చైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి, కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి, మహ్మద్ జాఫర్, అతిక్ అక్కాని, నిజాం, రంగా అరుణ్, జమిలాలోద్దిన్, అక్రమ్, యిర్మీయా, జహీంగిర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున్ రెడ్డి, నర్సింహారెడ్డి, వి.రాములు, శ్రీకాంత్ రెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కుతుబోద్దిన్, నర్సింహులు, హర్షవర్ధన్ రెడ్డి, అశ్విన్ పాటిల్, నథానెయల్, జి.కిరణ్ కుమార్ గౌడ్, జగదీశ్వర్ రెడ్డి, గుండా రెడ్డి, రాజు నాయక్, బర్కత్, రాజు, నరేష్ బబ్లూ, మరియు ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ నారీ సెల్ ఆధ్వర్యంలో

# ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు





**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 2:** ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ రీజియన్--17 నారీ సెల్ ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి మందిరంలో స్నేహితుల దినోత్సవాన్ని ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సతీమణి అనుపమ సంజీవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె డాక్టర్లు, ఇంపాక్ట్ నారీ సెల్ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ స్వయంగా ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టి స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనుపమ సంజీవరెడ్డి మాట్లాడుతూ..స్నేహం అనేది మన జీవితంలో అమూల్యమైన బంధం. ప్రేమ, పరస్పర గౌరవం, నమ్మకం, సహకారం ఉన్నచోటే నిజమైన స్నేహం ఉంటుంది. సమాజంలో ఐక్యత, సేవాభావం పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయి అని పేర్కొన్నారు. నారీ సెల్ సభ్యులు మాట్లాడుతూ.. మహిళల్లో స్నేహభావం, పరస్పర సహకారం, సామాజిక సేవా దృక్పథాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఒకరికొకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టుకుని శుభాకాంక్షలు తెలుపుకుంటూ స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేసుకున్నారు. ఆత్మీయ వాతావరణంలో నిర్వహించిన ఈ వేడుక విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ నారీ సెల్ డైరెక్టర్ మధుర, రీజినల్ సెక్రటరీ శ్వేత, జాయింట్ సెక్రటరీ కరుణ దేశ్‌ముఖ్, లావణ్య, ఐసీఐ సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏడుపాయల్లో ఆషాఢ శోభ ఫలాంబరి అవతారంలో దర్శనమిచ్చిన వనదుర్గా భవానీ మాత!



**మెదక్ (ప్రజా జ్యోతి)** మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ ఏడుపాయల వనదుర్గా భవానీ మాత ఆలయం ఆధ్యాత్మిక శోభతో విలసిల్లుతోంది! ఆషాడ మాసం ఆదివారాన్ని పురస్కరించుకొని... ఏడుపాయల వనదుర్గ అమ్మవారు ఈరోజు భక్తులకు "ఫలాంబరి" రూపంలో దివ్య దర్శనమిచ్చారు! దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ అర్చకులు అమ్మవారిని అనేక రకాల తాజా ఫలాలు (పండ్ల)తో నయన మనోహరంగా అలంకరించారు. ఆధ్యాత్మిక శోభతో మెరిసిపోతున్న అమ్మవారి ఫలాంబరి అవతారాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి పోటెత్తారు.

?పావన ఆషాడ మాసం కావడం, పైగా ఆదివారం కావడంతో తెలంగాణ నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులతో ఏడుపాయల క్షేత్రం కిటకిటలాడింది. పవిత్ర మంజీరా నదీ పాయల్లో పుణ్యస్నాలు ఆచరించిన భక్తులు... ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారికి మొక్కుబడులు చెల్లించుకున్నారు.

## మెదక్ పాత హనుమాన్ మందిరంలో ఘనంగా 'రామ భజన' -- ఆధ్యాత్మిక పారవశ్యంలో భక్తులు!



**మెదక్ (ప్రజా జ్యోతి)** మెదక్ పాత హనుమాన్ మందిరంలో ఘనంగా సాగుతున్న 'రామ భజన' -- చిన్నతనం నుంచే పిల్లలలో భక్తిభావాన్ని పెంపొందించడమే లక్ష్యం! మెదక్ పట్టణంలోని ప్రముఖ పురాతన శ్రీ హనుమాన్ మందిరం (షిమాన్) యందు గత మూడు, నాలుగు వారాలుగా "రామభక్త భజన పరివార్" ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాట్సాప్ గ్రూప్ ద్వారా సేకరించిన భక్తుల భాగస్వామ్యంతో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.

?ఈ భజన కార్యక్రమానికి పట్టణ ప్రజల నుంచి, స్థానిక భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ప్రతి వారం పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతూ ఆధ్యాత్మిక ఆనందంలో మునిగితేలుతున్నారు.

### శ్రీ మహంకాళి మందిరం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా

# నిర్వహించిన సామూహిక బోనాల ఉత్సవం





ముఖ్య అతిథిగా పాల్గొన్న సంగారెడ్డి ఎమ్మెల్యే కంటెస్టెంట్ అభ్యర్థి పులిమామిడి రాజు

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ఆగస్టు 2:** సదాశివపేట పట్టణంలోని చాపలకేరిలో శ్రీ మహంకాళి మందిరం ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక బోనాల ఊరేగింపు ఉత్సవం భక్తిశ్రద్ధల మధ్య పోతురాజుల విన్యాసాలతో, జోగిని బోనంతో యువకుల దాన్సులతో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జోగిని బోనం అందరిని అలరించింది. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే కంటెస్టెంట్ అభ్యర్థి పులిమామిడి రాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

ఈ సందర్భంగా సదాశివపేట మున్సిపల్ చైర్మన్ మునిపల్లి సత్యనారాయణ, 11వ వార్డు కౌన్సిలర్ వైద్యం గోపి--ప్రియాంక పవన్, 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమతతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు.

ప్రతి సంవత్సరం ఆనవాయితీగా పులిమామిడి రాజు దంపతులు అమ్మవారికి బంగారు కళ్లతో పాటు బంగారు నుదుటి తిలకాన్ని ప్రత్యేకంగా తయారు చేయించి సమర్పించడం విశేషంగా నిలిచింది. భక్తి పారవశ్యంతో సమర్పించిన ఈ కానుకలు భక్తుల ప్రశంసలు అందుకున్నాయి.

ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ, చాపలకేరిలో వెలసిన శ్రీ మహంకాళి అమ్మవారు మహిమగల దేవతగా భక్తుల విశ్వాసాన్ని చూరగొన్నారని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారని, భక్తితో కోరుకున్న కోరికలు నెరవేరుతున్నాయని అన్నారు. ప్రతి సంవత్సరం ఆదివారం నిర్వహించే బోనాల ఊరేగింపు చాపలకేరి నుండి దుర్గాభవాని ఆలయం వరకు అత్యంత వైభవంగా సాగి, అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా కొనసాగుతోందని పేర్కొన్నారు.

ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్పర్సన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రేణుక చిరంజీవి, కౌన్సిలర్లు పులిమామిడి మమత, వైద్యం గోపి ప్రియాంక పవన్ , శంకర్ గౌడ్, నర్సింలు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పట్నూరి నాగరాజు గౌడ్, విద్యాసాగర్ రెడ్డి, కోవూరి విజయ్, షాజీ భాయ్, బిట్ల ప్రేమ్, లడ్డు వెంకన్నబాబు, శ్రీ మహంకాళి మందిరం అధ్యక్షుడు నల్ల సుధాకర్ , కార్యదర్శి శంకర్, కమిటీ సభ్యులు చాపల హన్మంతు, బంటు రవి, అఖిల్, క్రిష్ణ, ప్రవీణ్, నరేందర్, మనోహర్, ఆనంద్ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొని బోనాల ఉత్సవాలను విజయవంతం చేశారు.

## చౌటకూర్ ఉప సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రజనీ గోపాల్

బొమ్మారెడ్డిగూడెంలో ఘన సన్మానం..
గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని హామీ



**అందోల్, ఆగస్టు 2 (ప్రజాజ్యోతి):** చౌటకూర్ మండల ఉప సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బొమ్మారెడ్డిగూడెం గ్రామ ఉప సర్పంచ్ రజనీ గోపాల్ నియామకం కావడం మండల వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. న్యూ ఒన్నాపూర్ సమీపంలో ఆదివారం నిర్వహించిన మండల ఉప సర్పంచ్‌ల ఫోరం సమావేశంలో ఆయనను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. నియామకం అనంతరం బొమ్మారెడ్డిగూడెం గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో రజనీ గోపాల్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ గ్రామీణ సమస్యల పరిష్కారం, ఉప సర్పంచ్‌ల హక్కుల పరిరక్షణలో ఆయన సమర్థ నాయకత్వాన్ని కనబరుస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. రజనీ గోపాల్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, మండలంలోని ప్రతి గ్రామ ఉప సర్పంచ్‌తో సమన్వయం చేసుకుంటూ వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని చెప్పారు. సన్మాన కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు, బొమ్మారెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు, వార్డు సభ్యులు మూడ్ గోపాల్, వడిత్య, సుభాష్, మేనక, గణేష్, గణపతి నాయక్, బాబులాల్ నాయక్, గౌతమ్ నాయక్, రాజు, సంతోష్, అభిలాష్ గోపాల్, మొగులయ్య, ప్రవీణ్, సురేష్, భరత్ తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

**"సమష్టి కృషితో గ్రామాభివృద్ధి"**

ఉప సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లభించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని రజనీ గోపాల్ తెలిపారు. ఉప సర్పంచ్‌ల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు గ్రామాల సమగ్ర అభివృద్ధికి అవసరమైన చర్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొన్నారు.

## మల్కాపూర్ శేషాద్రి నగర్ బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్యే చింత ప్రభాకర్..



**కొండాపూర్ ప్రజా జ్యోతి** కొండాపూర్ మండలంలోని మల్కాపూర్ గ్రామ శేషాద్రి నగర్‌లో ఘనంగా నిర్వహిస్తున్న బోనాల ఉత్సవాల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు. ఉత్సవాలకు పెద్ద ఎత్తున హాజరైన భక్తులను ఎమ్మెల్యే పలకరించి, బోనాల వంటి సంప్రదాయ పండుగలు మన సంస్కృతి, ఆధ్యాత్మిక విలువలకు ప్రతీకలని పేర్కొన్నారు. ప్రజలంతా ఐక్యంగా పండుగలను జరుపుకోవడం ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమానికి శేషాద్రి నగర్ కాలనీ అధ్యక్షుడు నాగభూషణం, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విఠల్, మాజీ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, దేవేందర్, పీఏసీఎస్ చైర్మన్ పవన్ కుమార్, ప్రశాంత్, మైపాల్‌తో పాటు కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్కాపూర్‌లో డ్రైనేజీ సమస్యలు..

-మొదటిపేజీ తరువాయి

విద్యాసంస్థల పరిసరాల్లో పేరుకుపోయిన మురుగు నీటిని వెంటనే తొలగించి, డ్రైనేజీలను శుభ్రపరచడంతో పాటు దోమల నివారణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు, తల్లిదండ్రులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## కల్హేర్ మండల పరిధిలో జోరుగా వరి నాట్లు



**కల్హేర్, ఆగస్టు 2:** ప్రజా జ్యోతి కల్హేర్ మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల ప్రభావంతో రైతులు వరి నాట్ల పనులను ముమ్మరం చేశారు. చెరువులు, కుంటలు నిండడంతో పాటు భూగర్భ జలాలు పెరిగే పరిస్థితులు ఏర్పడటంతో బోరుబావుల ఆధారంగా కూడా సాగు వేగం అందుకుంది. దీంతో మండలంలోని పలు గ్రామాల్లో వ్యవసాయ క్షేత్రాలు నాట్లతో కళకళలాడుతున్నాయి. ఈ సీజన్‌లో అనుకూల వాతావరణం ఉండటంతో రైతులు సమయానికి నాట్లు పూర్తి చేసేందుకు శ్రమిస్తున్నారు. అయితే వ్యవసాయ కూలీలకు డిమాండ్ పెరగడంతో కూలీ రేట్లు ఒక్కసారిగా పెరిగాయి. మహిళా కూలీలకు, పురుష కూలీలకు గతంతో పోలిస్తే అధిక కూలీలు చెల్లించాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు.

## సదాశివపేటలో బోనాల ఉత్సవాల్లో

# పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్





**సంగారెడ్డి (ప్రజా జ్యోతి)** సదాశివపేట పట్టణంలో ఆషాఢ మాసం సందర్భంగా వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బోనాల ఉత్సవాలు, ఊరేగింపు కార్యక్రమాల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి పతకేరి, గొల్లకేరి పద్మశాలి సంఘం, కురుమ సంఘం,కౌన్సిలర్ గౌరీదేవి తుల్జారం రాఘవేంద్ర నగర్ బోనాలు, మహంకాళి ఆలయం, చాపలకేరి మహంకాళి బోనాలు , బంగారు మైసమ్మ బోనాలు , గొల్ల యాదవ సంఘం బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాలకు విచ్చేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు నిర్వాహకులు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం ప్రజలతో మమేకమై ప్రజలతో ముచ్చటిస్తూ బోనాల ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, పట్టణ అధ్యక్షుడు వీరేశం, చింత సాయినాథ్, చెన్నకర్ , కౌన్సిలర్ సోమశేఖర్, శ్రీధర్ రెడ్డి, అశోక్ గౌడ్, చిక్కుల మల్లేశం, నగేష్, సంక్షయ్ గౌడ్, నక్క పప్పి నాని శ్రీకాంత్, నల్ల సుధాకర్, మెరుగు శంకర్, మాజీ సర్పంచ్ పెద్ద గొల్ల శ్రీహరి, మహిళలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి (ప్రజా జ్యోతి)** ఆషాఢ మాసం సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే స్థానిక ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ బోనాల ఉత్సవాల విశిష్టతను కొనియాడారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుండు సత్యనారాయణ, బాబురావు, రాజు, జీవీ శ్రీనివాస్, విఠల్, చింత గోపాల్, చింత సాయినాథ్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్‌లో జూద స్థావరంపై పోలీసుల దాడి

**-22 మంది అరెస్ట్, రూ.3.52 లక్షలు స్వాధీనం**

**-ఎస్సై రాసుల శ్రీశైలం**

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 2:** పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు నారాయణఖేడ్ పోలీసులు జూద స్థావరంపై ఆకస్మిక దాడి నిర్వహించి 22 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.3,52,000 నగదును స్వాధీనం చేసుకున్నట్లు నారాయణఖేడ్ ఎస్సై రాసుల శ్రీశైలం తెలిపారు. శుక్రవారం రాత్రి నారాయణఖేడ్ పట్టణంలోని ఓ జూద గృహంపై ఎస్సై రాసుల శ్రీశైలం ఆధ్వర్యంలో కానిస్టేబుళ్లు హరి, రాహుల్, సంకీర్తన్ రెడ్డి, శ్రీకాంత్, పరమానందం, ప్రవీణ్‌లతో కలిసి దాడి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. పేకాట ఆడుతున్న 22 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద ఉన్న రూ.3,52,000 నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ ఘటనకు సంబంధించి నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. జూదం, పేకాట వంటి చట్టవిరుద్ధ



కార్యకలాపాలపై నిరంతరం ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కృష్ణాపూర్ ఫ్యాక్స్ డైరెక్టర్ మల్లోడ్డి గోపాల్ మన్మనీ ఘనంగా బర్త్‌డే వేడుకలు.. మాజీ జెడ్పీటీసీ జి. నరసింహ రెడ్డి శుభాకాంక్షలు



**కల్హేర్.2.ఆగస్టు.ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా, కల్హేర్ మండలం: కల్హేర్ మండలం కృష్ణాపూర్ గ్రామానికి చెందిన కృష్ణాపూర్ ప్యాక్స్ డైరెక్టర్ మల్లోడి గోపాల్ మనుమడి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్హేర్ మండలం మాజీ జెడ్పీటీసీ జి. నరసింహ రెడ్డి పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు అలీ, కృష్ణాపూర్ ప్యాక్స్ చైర్మన్ కృష్ణ గౌడ్, కృష్ణాపూర్ మాజీ సర్పంచ్ పండరి, మాజీ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు హనుమాన్లు, ఎం. వెంకయ్య, గోపాల్ కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలు ఆత్మీయ వాతావరణంలో నిర్వహించగా, హాజరైన అతిథులకు గోపాల్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఆత్మహత్య

నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 2: నారాయణఖేడ్ పట్టణంలోని సాయిబాబా కాలనీలో నివాసం ఉంటున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు కపిల సిద్ధలింగప్ప (38) ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నారాయణఖేడ్ ఎస్సై రాసుల శ్రీశైలం తెలిపిన వివరాల ప్రకారం.. చాప్టా-కె గ్రామానికి చెందిన సిద్ధలింగప్పకు ఐదేళ్ల క్రితం నారాయణఖేడ్ కు పట్టణంలోని మంగల్ పేట్ కు చెందిన భాగ్యలక్ష్మితో ప్రేమ వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. మూడు రోజుల క్రితం భార్య పిల్లలతో కలిసి తన పుట్టింటికి వెళ్లగా, సిద్ధలింగప్ప ఇంట్లో ఒంటరిగా ఉన్నాడు. ఆగస్టు 1న సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో తన బావమరిది జ్ఞానేశ్వర్‌కు వీడియో కాల్ చేసి నేను చనిపోతున్నా అని చెప్పి కాల్‌ను నిలిపివేశాడు. దీంతో అప్రమత్తమైన జ్ఞానేశ్వర్ వెంటనే ఇంటికి



వెళ్లగా, లోపల నుంచి తలుపులు వేసి ఉండటంతో పలుమార్లు పిలిచినా స్పందన రాలేదు. అనంతరం తలుపులు పగులగొట్టి లోపలికి వెళ్లి చూడగా సిద్ధలింగప్ప ఉరికి వేలాడుతూ కనిపించాడు. వెంటనే ఆయనను నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు విధి నిర్వహణలో ఉన్న వైద్యులు నిర్ధారించారు. కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో పాటు ఫిర్స్ వ్యాధితో బాధపడుతూ తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని తండ్రి కపిల శరణప్ప ఫిర్యాదులో పేర్కొన్నారని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

# అలంకారప్రాయంగా నిలిచిన
# కల్హేర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనం

**ఏళ్లుగా నిర్మాణం నిలిచిపోవడంతో విద్యార్థుల్లో తీవ్ర నిరాశ ?**



**కల్హే ర్. 2.ఆగష్టు. ప్రజా జ్యోతి** కల్హేర్, సంగారెడ్డి జిల్లా: జిల్లాలోని మండల కేంద్రం కల్హేర్‌లో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనం ఏళ్లుగా అసంపూర్తిగా నిలిచిపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఈ కళాశాల భవనానికి శంకుస్థాపన చేసి నిర్మాణ పనులు ప్రారంభించారు. అయితే నిధుల కొరత, కాంట్రాక్టర్‌కు బిల్లుల చెల్లింపుల్లో జాప్యం లేదా పరిపాలనా నిర్లక్ష్యం వంటి కారణాలతో పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. దీంతో కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన భవనం ప్రస్తుతం కళావిహీనంగా, ఉపయోగం లేకుండా నిలిచిపోయింది. ఇదిలా ఉండగా, దాదాపు 50 సంవత్సరాల నాటి పాత భవనంలోనే ప్రభుత్వ జూనియర్ కళాశాల కొనసాగుతోంది. వర్షాకాలంలో పైకప్పు నుంచి నీరు కారడం, తరగతి గదులు తడిసిపోవడం, ఎండాకాలంలో తీవ్రమైన వేడి కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్నో సంవత్సరాలుగా నూతన భవనంలో చదువుకోవాలని ఆశించిన విద్యార్థులకు గత ఐదేళ్లుగా నిరాశే మిగిలింది. నిర్మాణం ఎందుకు నిలిచిపోయిందనే అంశంపై స్థానికులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. గత ప్రభుత్వ వైఫల్యమా? అధికారుల నిర్లక్ష్యమా? కాంట్రాక్టర్‌కు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడమా? లేక ప్రణాళిక లోపాలా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అదనంగా, కళాశాల భవనాన్ని గ్రామానికి దూరంగా, అడవి ప్రాంతంలో నిర్మించడం కూడా విమర్శలకు తావిస్తోంది. భవనానికి వెళ్లేందుకు సరైన రహదారి లేకపోవడం, విద్యార్థులు, అధ్యాపకులకు రవాణా సౌకర్యాలు లేకపోవడం మరో ప్రధాన సమస్యగా మారింది.

ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, నిలిచిపోయిన కళాశాల భవన నిర్మాణ పనులను తక్షణమే పునఃప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కాబోయే సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా వినోద్ నాయక్..?

**అధికారంలో కాంగ్రెస్ ఉన్నా.. బీఆర్ఎస్‌కే ఫోరం పీఠం దక్కనున్నదా?**

**బీఆర్ఎస్ సర్పంచులు ఏకాభిప్రాయానికి వచ్చినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం..**



**కొండాపూర్ ప్రజా జ్యోతి** కొండాపూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడి ఎంపికపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, బీఆర్ఎస్ పార్టీకి చెందిన వినోద్ నాయక్ పేరు సర్పంచుల ఫోరం అధ్యక్ష పదవికి బలంగా వినిపిస్తోంది. మండలంలోని బీఆర్ఎస్‌కు చెందిన సర్పంచులు ఇటీవల పలుమార్లు సమావేశమై ఫోరం అధ్యక్షుడి ఎంపికపై చర్చించినట్లు సమాచారం. అన్ని వర్గాలను సమన్వయం చేసుకునే నాయకత్వం అవసరమనే అభిప్రాయంతో వినోద్ నాయక్ పేరును ముందుకు తీసుకొచ్చినట్లు రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పటికీ, మండల స్థాయిలో సర్పంచుల ఫోరం అధ్యక్ష పదవి బీఆర్ఎస్ వర్గానికే దక్కే అవకాశాలు ఉన్నాయనే ప్రచారం జరుగుతోంది. ఈ పరిణామం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. అయితే, సర్పంచుల ఫోరం అధ్యక్షుడి ఎంపికపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. త్వరలో సమావేశం నిర్వహించి అధ్యక్షుడి పేరును అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

## బాధితుడికి న్యాయం చేయాలి: నవోదయ సిద్దార్థ



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 2:** నారాయణఖేడ్ మండలంలోని బాణాపూర్ గ్రామానికి చెందిన దుర్గయ్య తనకు చెందిన 33 గుంటల భూమిని కొందరు అక్రమంగా కబ్జా చేశారని ఆరోపిస్తూ, తనకు న్యాయం చేయాలని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో సంస్థ చైర్మన్ నవోదయ సిద్ధార్థకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై స్పందించిన నవోదయ సిద్ధార్థ ఆదివారం బాణాపూర్ గ్రామాన్ని సందర్శించి, గ్రామ సర్పంచ్ విజయ్‌తో కలిసి ఘటనకు సంబంధించిన వివరాలను సేకరించారు. అనంతరం నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రాసుల శ్రీశైలంను కలిసి బాధితుడికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా నవోదయ సిద్ధార్థ మాట్లాడుతూ..బాధితుడి ఫిర్యాదుపై పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి, నిజానిజాలు వెలికి తీసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. పేదలు, బలహీన వర్గాలకు చెందిన వారి భూములను అక్రమంగా కబ్జా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బాధితుడికి పూర్తి న్యాయం జరిగే వరకు ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అండగా ఉంటుందని తెలిపారు. స్థానిక ప్రజలు కూడా ఇలాంటి సమస్యలపై భయపడకుండా చట్టబద్ధంగా ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ డాక్టర్ దిగ్గే బాబు, రాష్ట్ర నాయకులు డాక్టర్ ఓంప్రకాష్, కోర్ కమిటీ సభ్యులు ప్రభాకర్, సంగారెడ్డి, మేడ్చల్, జిల్లాల అధ్యక్షులు గాల్‌రెడ్డి, డాక్టర్ బాబురావు, సంగారెడ్డి జిల్లాల ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. ఖైసర్, జిల్లా కార్యదర్శి ప్రసాద్, కుత్బుల్లాపూర్ మండల్ ఉపాధ్యక్షులు సాయి, సంస్థ నాయకులు సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కల్హేర్: మండలం లోని జెమ్లా నాయక్ తండాలో దోమల మందు పిచికారీ

**సర్పంచ్ గోవిందా నాయక్**





**కల్హేర్, ఆగస్టు 2: ప్రజా జ్యోతి** సీజనల్ వ్యాధుల నివారణ, పారిశుధ్య నిర్వహణలో భాగంగా కల్హేర్ మండలం జెమ్లా నాయక్ తండాలో ఆదివారం దోమల నివారణ మందుతో పాటు పిచ్చిమొక్కల నిర్మూలన కోసం గడ్డి మందు పిచికారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోవింద్ నాయక్ మాట్లాడుతూ వర్షాకాలంలో డెంగీ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున గ్రామ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఇళ్ల పరిసరాల్లో నిల్వ నీరు లేకుండా చూసుకోవడంతో పాటు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తామని ఆయన తెలిపారు. గ్రామస్థులు కూడా పరిశుభ్రత పాటించి స్థానిక సంస్థలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఐఎన్‌హెచ్ఆర్‌పీసీ చైర్మన్ నవోదయ సిద్దార్థకు సన్మానం



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 2:** ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ చైర్మన్ నవోదయ సిద్ధార్థను సంస్థ కోఆర్డినేటర్ డాక్టర్ దిగ్గే బాబు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ దిగ్గే బాబు మాట్లాడుతూ.. కంగ్టి, నారాయణఖేడ్ మండలాల్లో బాధితుల ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ వారి తరఫున గళమెత్తి సమస్యల పరిష్కారం కోసం నవోదయ సిద్ధార్థ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. బాధితులకు న్యాయం జరిగే వరకు సంస్థ తరఫున అండగా నిలుస్తూ, మానవ హక్కుల పరిరక్షణ కోసం ఇదే నిబద్ధతతో పోరాటాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. సమాజంలో న్యాయం, మానవ హక్కుల పరిరక్షణే సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, ఆ దిశగా మరింత సమర్థవంతంగా సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ బాధ్యులు డాక్టర్, ఓం ప్రకాష్, ఖైసర్, సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.